నమస్తే తెలంగాణ
నల్లగొండ, శుక్రవారం 1 మార్చి 2024
FRIDAY, MARCH 1, 2024

## సోమప్ప ఆలయానికి వెండి గొడుకు బహూకరణ

సోమప్ప సోమేశ్వరుడికి వెండి గొడుగును బహూకరిస్తున్న భక్తులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 29 : మండలంలోని సోమారంలో గల సోమప్ప సోమేశ్వర ఆలయంలోని స్వామి వారికి రూ. 80 వేల విలువ గల వెండి గొడుగును గురువారం పలువురు భక్తులు కలిసి బహూకరించారు. మిర్యాలగూడకు చెందిన కట్ట సోమిరెడ్డి– శాంతకుమారి దంపతులు రూ. 50వేలు, నేరేడుచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు, పావని దంపతులు రూ.30వేలు వెచ్చించి స్వామి వారికి వెండి గొడుగు, ఇత్తడి జ్యోతిర్లింగాలకు తాపడం చేయించి ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, పెదపంగ ప్రవీణ్, లక్ష్మయ్య, సోములు, సైదులు, కృష్ణారావు, సజీవరెడ్డి, భుజంరగావు, అజయ్, సత్తారు, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రవి, చంద్రయ్య, రహీం పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల, ఫిబ్రవరి 29 : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎ.అశోక్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో సివిల్ రైట్స్ డే సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వ్యవస్థల తల రాతలను మార్చే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో 2వ వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మున్సిపల్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలి : ఎంపీపీ**

సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 29 : రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, దళితులు చదువుల్లో రాణించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మండల పరిధిలోని ఆరెగూడెంలో గురువారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని, ప్రశాంతమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, ఆర్ఐ రవి, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు పులగం రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి : బీఎస్పీ

గరిడేపల్లి, ఫిబ్రవరి 29 : ప్రభుత్వం అర్హులందరికీ నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జిలకర రామస్వామి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు ఆరు గ్యారెంటీలు అందజేస్తామని చెప్పిందని, అర్హత గల చాలా మందికి రేషన్ కార్డులు లేకపోవడం పథకాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందుగా వీటిపై దృష్టి పెట్టాలని తెలిపారు.

## విద్యార్థినులు సమాజంపై అవగాహన పెంచుకోవాలి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్‌డీఓ లత

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 29 : విద్యార్థినులు చదువుతో పాటు సమాజంపై అగాహన పెంచుకోవాలని, ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని డీఎస్‌డీఓ లత అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ మహిళా సాధికారత మిషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సంక్షేమ బాలికల వసతి గృహం–2 విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. విద్యార్థినులు తాము ఉండే హాస్టళ్లలో తోటి విద్యార్థినులు డిప్రెషన్, మానసిక సమస్యలు, ప్రేమ వైఫల్యం, అబ్బాయిల వేధింపులు ఉంటే వెంటనే 14416కు సమాచారం ఇవ్వాలన్నారు. చిన్న చిన్న సమస్యలకు అతిగా ఆలోచించి ఆత్మహత్యలకు పాల్పడి తల్లిదండ్రులకు శోకం మిగల్చవద్దని సూచించారు. అబ్బాయిలు వేధిస్తే షీటీమ్ 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సైక్రియాట్రిస్ట్ మీసాల స్రవంతి, వార్డెన్లు నీలమ్మ, ఇందిర, శ్రీదేవి, స్త్రీ శిశు సంక్షేమ మహిళా సాధికారత మిషన్ కో–ఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.

## కళాశాలల సమస్యలపై మంత్రికి వినతి

కోదాడ రూరల్, ఫిబ్రవరి29 : మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గురువారం కళాశాలల యాజమాన్య సంఘం సభ్యులు కలిశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందించి విద్యా సంస్థలను ఆదుకోవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో గింజల రమణారెడ్డి, టి.శ్రీనివాస్‌రెడ్డి, కేపీబీవీ కుమార్ ఉన్నారు.

**SRI AUROBINDO'S HIGH SCHOOL E/M**
Gaddipally (V), Garidepally (M), Suryapet (Dist)-508201. Ph: 9490688578
**RECRUITING TEACHERS**
Looking for trained Teachers who are eager to learn and want to bring change in Education System.
**Secondary Section:**
**Subject:** Mathematics with Computer Skills, Science and Social Studies.
**Qualification:** Graduate/Post Graduate with B.Ed.
**Primary Section:** : Home Room Teachers (TWO)-Graduate/TTC
: Assistant Teacher (ONE)-12th Pas
For Candidates with Quality Teaching and Learning Experience-Salary is negotiable
**Walk in Interview :**
**March- 2nd to 5th, 3-5 PM**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**డాక్యుమెంట్ పోయినది**
★ బొల్లెడ్డు లింగయ్య, S/o. ముత్తయ్య, శ్రీనగర్ కాలనీ, నల్లగొండ నివాసికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ (No. 6402/2022) TSRTC బస్సులో నల్లగొండ నుండి హైదరాబాద్‌కు ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర: 9848861650.
NT-NLG

**పోయినది**
★ మర్రిపల్లి రమాదేవి D/o మర్రిపల్లి మల్లయ్య, R/o నాగారం, మం।। నాగారం, జిల్లా సూర్యాపేట అను పేరు గల YSR హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఆటోలో వెళ్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర।। సెల్: 9704976399
NT-0000

**CHANGE OF NAME**
★ I, SRILATHA DANDAM, W/o. Venkatesh Dandem, R/o. H.No. 4-125, Mahadevpur, Bibi Nagar, Yadadri Bhuvanagiri-508 126. Changed My Name as "SRILATHA DANDEM".
NT-328052

**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

## ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

- మార్చి 1 నుంచి 9 వరకు
- మండలానికి మూడు ప్రత్యేక టీమ్‌లు : కలెక్టర్

సూర్యాపేట, ఫిబ్రవరి 29 : ధరణిలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుంచి 9వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని కలెక్టర్ యస్. వెంకట్రావ్ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం తాసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. ప్రతి మండలానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ధరణి పరిశీలన బృందంలో రెవెన్యూ అధికారులతోపాటు ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని చెప్పారు. తాసీల్దార్ స్థాయిలో అసైన్డ్ భూము లు, వారసత్వం, నిర్దిష్ట భూమి, ఖాతా విలీనం కోసం దరఖాస్తులు పరిష్కరిస్తారని, ఆర్డీఓ స్థాయిలో కోర్టు కేసులు, పాస్ బుక్ డేటా మార్పులు, చేర్పులు చేస్తారని తెలిపా రు. మూడో స్థాయి కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. దరఖాస్తులు ఎందుకు తిరస్కరణకు గురయ్యాయో తెలియచేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను గ్రామాల వారీగా ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఎన్‌జీఎస్ వైట్ సిమెంట్ పరిశ్రమకు ప్రజామోదం

- సర్వే నంబర్ 540లో భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ : కలెక్టర్

ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

మఠంపల్లి, ఫిబ్రవరి 29 : మండలంలోని సుల్తాన్‌పురం తండా శివారు పెదవీడు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 540లో తమిళనాడుకు చెందిన సంస్థ ఎన్‌జీఎస్ వైట్ సిమెంట్ మిక్సింగ్ ప్లాంట్ పరిశ్రమను ఏర్పాటు చేయనుండగా గురువారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అధ్యక్షతన ప్లాంట్ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. ఈ సందర్భంగా ప్రజలు నిర్మాణానికి అనుకూలంగా మద్దతు పలికారు. పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ రోజుకు 200 టన్నుల వైట్ సిమెంట్ ఉత్పత్తి చేస్తామని, ముడి సరుకు, క్లింకర్ అరబ్ కంట్రీస్, మలేసియా, దుబాయి ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటామని తెలిపారు. మన దేశంలో రాజస్థాన్ ఈ పరిశ్రమలు అధికంగా ఉన్నాయన్నారు. మండలంలోని రఘునాథ పాలెం ప్రాంతం నుంచి సున్నపురాయి తీసుకుంటామని, పూర్తి కాలుష్యరహితంగా పరిశ్రమ ఉంటుందని చెప్పారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పరిశ్రమ నిర్మాణం స్వాగతిస్తున్నామని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రజాభిప్రాయ సేకరణలో యాజమాన్యం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని కోరారు. సర్వే నంబర్ 540లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పలువురు చెప్పడంతో కలెక్టర్ దీనికి స్పందిస్తూ త్వరలో సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అభిప్రాయ సేకరణలో 46మంది ప్రత్యక్షంగా తమ అభిప్రాయాలను వెల్లడించారని, 11మంది పర్యావరణ ఆఫీస్‌కు లెటర్ ద్వారా, ఈ మెయిల్ ద్వారా పంపారని పర్యావరణ అధికారి వెల్లడించారు. కార్యక్రమంలో ఈఈ సురేశ్‌బాబు, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, తాసీల్దార్ మంగ రాథోడ్, సీఐలు చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రజితారెడ్డి, ఎండీ నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, భూక్యా మంజూనాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 29 : విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. జన విజ్ఞాన వేదిక, సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నేషనల్ సైన్స్ డే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థికి సైన్స్‌పై అవగాహన ఎంతో అవసరమని, దానికి వేదిక ప్రతినిధులు చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందించారు. దయానంద్, నారాయణ రెడ్డి, సోమ సురేశ్ కుమార్, లింగయ్య, జానయ్య, సుబ్బారావు, మల్లికార్జున్, అనిత, చిట్టిబాబు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## హైకోర్టు ఏజీపీగా గెల్లి శిల్ప

గెల్లి శిల్ప

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 29 : తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా(ఏజీపీ)గా సూర్యాపేట జిల్లాకు చెందిన గెల్లి శిల్పను నియామక మయ్యారు. చివ్వెంల మండలం బండమీది చందుపట్లకు చెందిన గెల్లి సత్యనారాయణ లక్ష్మి కాంతమ్మల రెండో కుమార్తె గెల్లి శిల్ప. 2017 నుంచి హైకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. శిల్ప క్రమశిక్షణ, ప్రతిభను గుర్తించిన న్యాయశాఖ అతి తక్కువ కాలంలోనే అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించింది. నిరుపేద కుటుంబానికి చెందిన శిల్ప చందుపట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, నేడు హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియామకం కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 29 : ఆటో బోల్తా పడడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన గురువారం మండల పరిధి చిమిర్యాల శివారు జాతీయ రహదారి సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిమిర్యాల గ్రామానికి చెందిన 20 మంది మహిళా కూలీలతో ఆటో ఆంధ్ర రాష్ట్రం కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లికి మిరప వేరేందుకు వెళ్తుండగా డ్రైవర్ అజాగ్రత్తతో బోల్తా పడింది. లాలమ్మ తలకు, అచ్చమ్మకు ముఖం, చెంపలకు గాయాలు కాగా మస్తానమ్మ కుడి చేయి విరిగింది. వీరిని చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇదే ప్రమాదం జాతీయ రహదారిపై జరిగి ఉంటే ప్రాణ నష్టం ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

## వేగ నియంత్రణకు స్టాపర్స్ అందజేత

నేరేడుచర్ల, ఫిబ్రవరి 29 : నేరేడుచర్లలో రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాల రద్దీని నియంత్రించడం కోసం పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన యాజమా న్యం రూ. 20వేలు వెచ్చించి రెండు స్టాపర్లను తయారు చేయించింది. వాటిని గురువారం స్కూల్ ప్రతినిధులు స్థానిక ఎస్ఐ రవీందర్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంలోని మిర్యాలగూడ–కోదాడ రహదారిపై వాహనాల వేగం విపరీతంగా పెరిగిందని, వాటిని నియంత్రించడం కోసం స్టాపర్లు కావాలని అడిగిన వెంటనే శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు ఉంటే వారిపేరు మీద స్టాపర్లు చేయించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మోతె, ఫిబ్రవరి 29 : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని హుస్సేనాబాద్‌లో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం హనుమాన్ యూత్ సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు, ఎంపీటీసీ ఉషా సంజీవరెడ్డి, నాయకులు సూధాకర్, బాణోతు దేవులనాయక్, లచ్చయ్య, లింగయ్య, బైరుపంగు సుధాకర్, వెంకన్న, హనుమాన్ పాల్గొన్నారు...

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నాగారం, ఫిబ్రవరి 29 : విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. నాగారం మండలం పసునూరు గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుంట రమేశ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ, పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ దిగోజు సోమలక్ష్మి, కేజీబీవీ ఎస్ఓ శిరీన్‌బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నూతనకల్, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని న్యూ జనరేషన్ పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తమతోటి విద్యార్థులకు బోధించి పిల్లలు అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మొలుగూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాకయ్య, ముత్తయ్య, శశికుమార్, సరళ, దీప్తి, గంగాధర్, నవ్య, శ్రీప్రియ, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆప్‌ను అణచివేసే ఆలోచనలను బీజేపీ మానుకోవాలి

- ఆప్ జిల్లా అధ్యక్షుడు రాజమల్లయ్య

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 29 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక అణచివేతకు ప్రయత్నాలు చేస్తున్నదని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇందారపు రాజమల్లయ్య అన్నారు. సూర్యాపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతిని నిర్మూలిస్తూ నిజాయితీగా ప్రభుత్వాలను నడుపుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు జారీ చేయడం బీజేపీ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. సూర్యాపేట జిలా కలెక్టరేట్‌కు వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యం మేరకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టరేట్‌లో ప్రజావాణిలో వచ్చే సమస్యల్లో ఎన్ని పరిష్కరిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కెళ్లపల్లి శ్యామ్‌కుమార్, కోశాధికారి మెరుగు విక్రమేందర్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సుంచు నర్సింహ, యూత్ ప్రెసిడెంట్ తక్కెళ్లపల్లి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార అంజయ్య, మహిళా కార్యదర్శి అనంతుల నవ్యశ్రీ, యూత్ సెక్రటరీ జిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేశవాపురంలో ఉచిత వైద్య శిబిరం

నడిగూడెం, ఫిబ్రవరి 29 : మండల పరిధిలోని కేశవాపురంలో లేబర్ కార్డు ఉన్నవారికి సీఎస్సీ హెల్త్ క్యాంప్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. లేబర్ కార్డు ఉన్న వారికి 59 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని సీఎస్సీ సెంటర్ వీఎల్ఈ మేకల నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ జావిద్, జొన్నలగడ్డ కార్తీక్, సాయి, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

చిలుకూరు, ఫిబ్రవరి 29 : కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారిపై గురువారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. పరిమితికి మించి ప్రజలను ఆటోల్లో తీసుకెళ్తే జరిమానా విధిస్తామని, కూలీ పనులకు ఆటోలలో ఎక్కువ దూరం ప్రయాణించడం మంచిది కాదని ఎస్ఐ రాంబాబుగౌడ్ సూచించారు. మధ్యంతాగి వాహనాలను నడపొద్దన్నారు.

## ముకుందాపురం మహిళకు గోల్డ్ మెడల్

పల్లపు స్వాతి

మద్దిరాల, ఫిబ్రవరి 29 : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన పల్లపు స్వాతికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గోల్డ్ మెడల్ ప్రదానం చేసింది. స్వాతి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (తెలుగు సాహిత్యం), ఎంఏ (అనువర్తిత భాషాశాస్త్రం), తెలుగు సాహిత్యంలో ఎంఫిల్ (మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ) చేశారు. ఆచార్య సి. మృణాళిని పర్యవేక్షణలో 'విమల రచనలు–సామాజికార్థిక విశ్లేషణ' అంశంపై పరిశోధన చేశారు. ఈ నెల 23న మౌఖిక పరీక్ష నిర్వహించి ఆమె ప్రతిభకు గోల్డ్ మెడల్ ప్రకటించారు. గురువారం జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా పల్లపు స్వాతి గోల్డ్ మెడల్ అందుకున్నారు.

## రైతు బంధును కొనసాగించాలి

స్థాయీ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ

సూర్యాపేట, ఫిబ్రవరి 29 : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి రైతు బంధు పథకాన్ని, గృహ లక్ష్మి పథకాలను కొనసాగించాలని జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ కోరారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం ఆరో స్థాయీ సంఘం సమావేశం ఆయన అధ్యక్షతన కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, యూరియా, గన్నీ బ్యాగులు తగినంతగా సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ అప్పారావు, జడ్పీటీసీలు మామిడి అనిత, కో– ఆప్షన్ సభ్యులు షేక్ జానిమియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీవీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

తమ్మర పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

కోదాడ రూరల్, ఫిబ్రవరి29 :ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బీవీఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణ పరిధి తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం సంస్థ అందించిన స్కూల్ బ్యాగుల పంపిణీలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధికి భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కౌన్సిలర్ సామినేని నరేశ్, అనంతగిరి ఎంపీపీ వెంకటేశ్వరావు, ఎంఈఓ సలీంషరీఫ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి, నాయకులు పుల్లారెడ్డి, నర్సింహారెడ్డి, మేకపోతుల సత్యనారాయణ, సతీశ్, పొనుగపాటి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక ఆధాయం

- ప్రాంతీయ ఉద్యాన అధికారి స్రవంతి

ఆయిల్ పామ్ తోటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి స్రవంతి

అర్వపల్లి, ఫిబ్రవరి 29 : ఆయిల్ పామ్ తోటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యానశాఖ అధికారి వి.స్రవంతి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్, కొమ్మాల, తిమ్మాపురంలో సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను గురువారం ఆమె పరిశీలించారు. నీటి వసతి ఉన్న రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలు సాగు చేసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ తోటలను రైతులు మూడు సంవత్సరాలు పోషించినట్లయితే 30సంవత్సరాలు ఆ చెట్ల ద్వారా రైతు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వి.శశికుమార్, ఫీల్డ్ సూపర్‌వైజర్ రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ సిబ్బంది సైదులు, నర్సింహ్మ పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి : సీపీఎం

గరిడేపల్లి : వెలిదండ సమీపంలో ఎండుతున్న పొలాలను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్‌రావు

గరిడేపల్లి, ఫిబ్రవరి 29 : నాగార్జున సాగర్ ఆయకట్టులో లక్షలాది ఎకరాల్లో సాగు చేసిన వరి పొలాలు నీళ్ల లేక పొట్ట దశలో ఎండిపోతున్నాయని, ప్రభుత్వం నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని వెలిదండ, కోనాయిగూడెం గ్రామాల్లో ఎండుతున్న వరి పొలాలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వకు నీరు రాక, బోర్లు, బావులు అడుగంటి సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ రైతు సంఘం మండల కార్యదర్శి యానాల సోమయ్య, భిక్షమయ్య, వీరయ్య, భాష, సైదులు, లక్ష్మయ్య, దుర్గయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల లెక్చరర్లుగా ఎంపిక

మేకల శిరీష

ఇంజమూరి నాగరాజు

మాదాసు పుష్పలత

నేరేడుచర్ల/చిలుకూరు, ఫిబ్రవరి 29 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో జిల్లాకు చెందిన ముగ్గురు లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన మేకల శిరీష, నేరేడుచర్ల పట్టణంలోని శివాజీ నగర్‌కు చెందిన ఇంజమూరి నాగరాజు జూనియర్ లెక్చరర్లుగా ఎంపికయ్యారు. పట్టుదలతో కష్టపడి చదివిన శిరీష గురుకుల ఫలితాల్లో జూనియర్, డిగ్రీ లెక్చరర్లతో పాటు పీజీటీగా ఏక కాలంలో మూడు ఉద్యోగాలకు అర్హత సాధించింది. అయినప్పటికీ జూనియర్ లెక్చరర్ ఉద్యోగాన్ని ఆమె ఎంపిక చేసుకుంది. చిలుకూరు గ్రామానికి చెందిన మాదాసు పుష్పలత డిగ్రీ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈమె ఇంటర్ వరకు గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసించి గురుకుల డిగ్రీ కళాశాల లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికవడంపై పలువురు అభినందనలు తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే చర్యలు

చిలుకూరు, ఫిబ్రవరి 29 : రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ దవ కుమార్, ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్ అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో గురువారం డీలర్లతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. డీలర్లు తమ రేషన్ పరిధిలో లబ్ధిదారులు బియ్యం పంపిణీ చేసేటప్పుడు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. రేషన్ బియ్యం అమ్మితే కార్డులు తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీటీ కరుణశ్రీ, ఆర్ఐలు దితరులు పాల్గొన్నారు.

## 'ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని ఆశ్రయించాలి'

సూర్యాపేట అర్బన్ ఫిబ్రవరి 29 : ప్రైవేట్ వైద్యం వ్యాపారమయమైందని, ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని ఆశ్రయించాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, రిటైర్డ్ తాసీల్దార్ ఎల్.భద్రయ్య కోరారు. డీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో వైద్య రంగంపై ఏర్పాటు చేసిన చర్చ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ వైద్యాన్ని ప్రభుత్వం బలోపేతం చేసి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ప్రభుత్వ అసుపత్రిలో ఎంఆర్ఏ స్కాన్‌తో పాటు కార్డియాలజీ, న్యూరో సర్జన్ , డెంటల్ ఆపరేషన్, ఐసీయూ బెడ్స్ కెపాసిటీ పెంచాలని వేదిక తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రేపాక లింగయ్య, సభ్యులు అబ్దుల్ కరీ, చామకూరి నర్సయ్య, ఆవుల నాగరాజు, జగన్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, అంతయ్య, పరమేశ్, సైదులు, గోపి పాల్గొన్నారు.